# కొత్త రచయితలు

అలారం మోగింది. బద్ధకంగా లేచి ఒళ్ళు విరుచుకుని కూర్చు న్నాడు శశిధర్. నెమ్మదిగా లేచి బయటకు వచ్చాడు. అంతా నిశ్శ బ్దంగా వుంది. చల్లని గాలి రివ్వున వీస్తోంది. గాలికి క్రోటన్స్ మొక్కలు హాయిగా తలలూగిస్తున్న ట్టుగా వున్నాయి. ఆకులపై రాత్రి పడిన మంచు బిందువులుముత్యాల్లా మెరుస్తున్నాయి. బాత్రూంలో ముఖం కడుక్కుని బాల్కనీలోకి వచ్చాడు.

చల్లని గాలిలో ఆ నీరవ నిశ్శ బ్దంలో అలలు అలలుగా సన్నగా తేలివస్తుంది పాట. "ఆకులో ఆకునై... కొమ్మలో కొమ్మనై... రెమ్మలో రెమ్మనై.. నునులేత..."

అలా మధురంగా సాగుతోంది పాట. ఆశ్చర్యపోయాడు శశిధర్ కొంచెం ముందుకొచ్చి పిట్టగోడపై చేతులా నించి కిందకు చూశాడు.

ఎదురింటి వాకిట్లో రంగవల్లులు తీర్చుతూ కనిపించిందామె. వంగి రంగవల్లులు దిద్దుతున్న ఆమె హరివిల్లులా అనిపించిందతనికి. ఆ చిక్కని చీకట్లో పాలరాతి లాంటి శరీరంతో మెరుపు తీగలా కన్పించిందామె. వంగి వుండడం వలన అస్పష్టంగా కనబడుతోంది. నిశ్శబ్దంగా పాట వింటూండిపోయాడు శశిధర్. వాకిలంతా రంగ వల్లులు దిద్దడానికి ఆమె లేవడం, వంగడం వంటి కదిలికల వలవ స్పష్టంగా కాకపోయినా, అస్పష్టంగా నైనా ఆమె రూపురేఖలు చూడగలిగాడతడు. పని ముగించి లోపలికి వెళుతున్న ఆమెను చూస్తూ ఆలోచనల్లో పడ్డాడు.

ఎదురింటిలోకి కొత్త వాళ్ళెవరో వస్తున్నారని అమ్మా వాళ్ళు చెబుతూ వుండగా విన్నా శశిధర్ అంతగా పట్టించుకోలేదు. వారం రోజులుగా అక్కయ్య వాళ్ళింటికి వెళ్ళి రాత్రే రావడం వలన వాళ్ళనెవరినీ చూడలేదు కూడాను.


## లవ్ స్టోరీ

"శశీ! ఎక్కడున్నావురా" అన్న పార్వతి కేకతో లోనికెళ్ళాడు శశిధర్.

తర్వాత స్నానం, టిఫిన్ చేసి వారంరోజులుగా కాలేజీకి వెళ్ళకపోవడంతో ఉత్సాహంగా, హడా విడిగా కాలేజీకి వెళ్ళిపోయాడు. ఆ రోజు రెండు మూడు పీరియడ్స్ మాత్రం జరిగాయి. ఆ తర్వాత లెక్చరర్స్ రాకపోవడంతో క్లాసులు జరగలేదు. ఇంతలో ఎన్.ఎస్.ఎస్. వాళ్ళందరినీ లెక్చరర్ విశ్వనాథరావు గారు పిలుస్తున్నారన టంతో విద్యార్థినులు కూడా కబుర్లు చెప్పు కుంటూ నడుస్తున్నారు.


విశ్వనాథరావుగారు ఆ రోజు కాలేజీ ఆవరణ లోని పిచ్చి మొక్కలు తీసివేసి వేరే చెట్లు పెట్టి నీరుపోసి పాదులు చేయాలంటూ ఎవరెవరు ఏం చెయ్యాలో అంతా వివరించారు.

కాంపౌండ్ వాల్ దగ్గరగా వున్న పిచ్చి మొక్కలు తవ్వి తీసివేసి పాదులు చేస్తున్నాడు. ఘల్లు ఘల్లున శబ్దం రావడంతో కర్ఛీఫ్‌తో నుదు టిపై తుడుచుకుంటూనే ఆలవోకగా తల తిప్పి మోచేతి గుండా చూశాడు. విస్మయంతో తెల్ల బోయాడు. పొద్దున చూసిన మెరుపుతీగె ఇప్పుడు వయ్యారంగా నడుముపై బిందెతో రాయంచలా కదిలి వస్తుంది. "ఘల్లు ఘల్లున కాలిగజ్జెలు మ్రోగంగ కలహంస నడకాల కలికి.." పాట గుర్తొచ్చిందతనికి. గాలికి, అల్లనల్లన కదిలే ముంగురులు, నుదుటిపై స్వేదం ముత్యాల్లా మెరుస్తుంటే అలసట కూడా అదొక రకమైన అందాన్ని తెచ్చిపెట్టగా, మల్లెపూల మృదుత్వాన్ని, సంపెంగల సువాసనను, సన్నజాజుల లాలిత్యాన్ని రంగరించి బ్రహ్మ మలచిన ప్రతిమలా, బాపు గీచిన బొమ్మలా వుంది. వంగి నీళ్ళు పోస్తున్న ఆమె అమృతాన్ని పంచుతున్న మోహినిలా అనిపిం చిందతని కళ్ళకు. ఇంద్రధనుస్సులా వంగిన నడుము, పట్టుకుచ్చులా నేలను తాకుతున్న వాల్జడ, లేచినపుడు విసురుగా అతని ముఖాన్ని తాకిన ఆ జడ నుంచి వచ్చిన పరిమళం ఇంకా అతన్ని చుట్టుముట్టినట్లుగానే వుంది. ప్రొద్దున అంత స్పష్టంగా చూడలేదతడు. ఇప్పుడు హా



కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

# ప్రేమ-తపన



త్తుగా ఒకేసారి పోత పోసిన బొమ్మలా వున్న ఆమెను చూసి తేరుకోలేకపోయాడు. తర్వాత పనంతా అన్యమనస్కంగానే చేశాడు. సార్ అంద రికీ తెప్పించిన టిఫిన్ కూడా తినలేకపోయాడు.

సాయంత్రం కూడా అంతా ఏదో పరధ్యానం గానే వున్నాడు శశిధర్. ఇంతవరకు కో-ఎద్యు కేషన్ కాలేజీలోనే చదువుతున్నా, ఏనాడూ ఎవర్నీ గురించీ ఇలా ఆలోచించలేదు. రాత్రి పార్వతి ఎంత కోప్పడుతున్నా అన్నం సరిగ్గా తినలేకపోయాడు. పుస్తకం చేత బట్టుకుని పరధ్యా నంగా ఏదో ఆలోచిస్తూ అట్లాగే పడుకుండి పోయాడు.

గడ్డిపై పడుకుని వున్నాడు అతడు. ఆమె మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి అతని తల వైపు కూర్చుని అతని తలను తన ఒళ్ళో పెట్టుకుని క్రాఫ్‌లోకి వేళ్ళు జొనిపి ఆశ్చర్యపో తున్న అతన్ని చూస్తూ "అయ్యో! పిచ్చి శశీ! నా కోసం అంత పిచ్చివాడివైపోతావా?" అంటూ అతని నుదుటిపై సుతారంగా ముంబిం చింది. ఆమె అధారాలను మైమరచి చూస్తున్నా డతను. ట్రింగ్ మంటున్న అలారం మొత మెళకువలోకి తెచ్చింది శశిధర్‌ని. మంచం మీద దిగ్గున లేచి కూర్చున్నాడు. అదంతా కల అంటే నమ్మబుద్ధి కావడం లేదు. ఇంకా నిజమన్న భ్రాంతిలోనే వున్నాడు. నుదుటిని మునివేళ్ళతో సుతారంగా రాసుకున్నాడు. లేచి బయటకు వచ్చాడు. చల్లని గాలి రివ్వున తాకింది. బాత్ రూంలో చల్లని నీళ్ళు ముఖంపై చిలకరించుకుని వస్తుంటే "పూవులేరి తేవె చెలి పోవలె కోవె లకు..." పాట సన్నగా, లయబద్ధంగా విన్పిస్తోంది. చప్పుడు చేయకుండా బాల్కనీలోకి వచ్చాడు. తెల్లని పరికిణీ, తెల్లని ఓణీతో చిమ్మ చీకట్లో వెన్నెల రేఖగా, చలికి కాస్తంత వణుకుతూ రంగ వల్లులు దిద్దుతున్న ఆమె విశ్వనాధుని "కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..." పాటను తల పింపజేస్తుండగా తన్మయత్వంగా ఆమెనే చూస్తూ చేతులుకట్టుకుని తల పంకిస్తూ నిలబడ్డాడతడు. పాట పాడుతూనే లేచి పూర్తయిన ముగ్గును చూస్తుందామె. గాలికి ఎగురుతున్న ముంగురుల్ని వెనక్కి తోస్తూ తలఎత్తిన ఆమెకు అతడు కన్పిం చాడు. పాట ఆపేసిందామె. అతడు కూడా తొట్రుపడి "హలో" అన్నాడు.

"హలో" అంటూ ఇంట్లోకి వెళుతున్న ఆమెను "మీ పేరు" అని అడిగాడు హఠాత్తుగా స్ఫురణకు రాగా.

"శిల్ప" అంటూ చెబుతూనే వెళ్ళిందామె.

'ఎంత ముచ్చటైన పేరు! పేరుకు తగ్గట్లుగానే అజంతా శిల్పానికి ప్రాణమిచ్చి నడిచి నటుల్లంది!!' అనుకున్నాడు శశిధర్.

వారం రోజుల్లో ఒకే క్లాస్ అయినందువల్ల, ఆమె కాస్తంత ఆలస్యంగా కాలేజీలో చేరడం వల్ల అతని నోట్సు తీసుకోవడం ద్వారా, ఎదురిల్లు అయ్యేసరికి అతని చెల్లెలి ఫ్రెండ్‌గా కాస్తంత స్నేహం, చనువు ఎక్కువయ్యాయి.

ఈ వారం రోజుల్లో ఆమె ఆలోచనలతో పిచ్చివాడవుతున్నాడు శశిధర్. చివరకు ఫ్రెండ్స్ ప్రోద్బలంతో ధైర్యం చేసి ఏమి రాయాలో, ఎలా రాయాలో తెలియకపోయినా క్లుప్తంగా "ఐ లవ్ యూ, ఐ వాంట్ టు మారీ యూ" అంటూ ఉత్తరం రాసి భయంతో, ఉద్వేగంతో ఆమెకు ఎవరూ లేనిది చూసి అందించాడు. ఆమె అది తీసుకుని చదివి ఒక్క క్షణం అతని ముఖం లోకి దీర్ఘంగా చూసింది. అతడు చాలా భయపడ్డాడు. కాని తర్వాత నవ్వుతూ వెళ్ళిపోయింది. ఇక అతని మనస్సు కోరికలతో విహంగమే అయ్యింది.

తర్వాత రోజు కోసం అతడు ఎంతో ఉత్సుకతతో ఎదురు చూశాడు. మర్నాడు శిల్ప శశిధర్‌కి ఒక పెద్ద ఉత్తరాన్ని అందించింది. అందులో ఇలా వుంది.

ప్రియమైన స్నేహితుడు శశిధర్‌కు,

నమస్తే నాకు ఎలా మొదలు పెట్టాలో తెలియడం లేదు. మీరు మన కొద్దిపాటి స్నేహాన్ని చూసి ఏవేవో ఊహించుకోవడం నాకు ఆశ్చర్యంగా వుంది. నేను కేవలం మీ ఒక్కరితోనే కాదు అందరితోనూ ఇంతే స్నేహంగా వుంటాను. మనకు పరిచయమై కేవలం వారం రోజులు. ఈ వారం రోజుల్లోనే మనిద్దరి అభిరుచులు, మనస్తత్వాలు ఒకరికి మరొకరికి తెల్సి నాయా? అయినా ఆడ, మగ స్నేహం చేయకూడదా? అలా స్నేహం చేస్తే అది తప్పక ప్రేమే అవుతుందా? అయి తీరాలా??

"ఐ లవ్‌యూ" అన్నారే!, అలు లవ్ అంటే తెలుసా మీకు? L- లాండ్ ఆఫ్ ట్రబుల్స్, O- ఓషన్ ఆఫ్ టియర్స్, V- వాలీ ఆఫ్ డెత్, E- ఎక్స్‌ప్లోజివ్ లైక్ బాంబ్.

పెళ్ళి చేసుకుంటానన్నారే, పెళ్ళి అంటే జీవితాంతం ఒకరి తోడు నీడగా మరొకరు కలిసి వుండే

## శాపం

చెలీ!

నీ కళ్ళు వాకిళ్ళలో వన్నీరు!
నా కళ్ళ ముంగిళ్ళలో కన్నీరు!!
నీ హృదయం ప్రొక్కుతుంది ప్రేమ పరవళ్ళు!
నా హృదయం చిక్కుకుంది
నిట్టూర్పుల కౌగిళ్ళు!!
నీ మనసు పొందుతుంది వినోదం!
నా మనసు మ్రింగుతుంది విషాదం!!
ఆషాఢ మేఘంలా నువ్వు!
తుషార బిందువులా నేను!!
అరవిరిసిన మందారపువ్వు నీ నవ్వు!
ఎండిన కాగితపు పువ్వు నా నవ్వు!!
వెకిలిగా నువ్వు!
వెలితిగా నేను!!
నేనేం చేశాను పాపం!
నా ప్రేమలో ఏమున్నది లోపం!!
నాపై నీకెందుకంత కోపం!!!
నాకెందుకేశావీ విషాద శాపం!!!!

— కొండేపు
లక్ష్మీనారాయణ ప్రసాద్

అమరాగ బంధం. అది ఈ నాలుగు రోజుల పరిచయంతోనే నిర్ణయించేసుకున్నారా? అయినా ఒకవేళ పెళ్ళి చేసుకుంటే... ఇపుడింకా చదువే పూర్తి కాలేదు- ఏం పెట్టి పోషిస్తారు? కనీసం మీ భార్య నోరు తెరిచి అడిగితే మీ స్వంత డబ్బుతో ఒక రూపాయి మల్లె పూలయినా తెచ్చివ్వగలరా? ఎంతోమంది సినిమాలు చూసి, కాలేజీ అవగానే తామేదో పెద్ద వాళ్ళయినట్లు ప్రేమించుకుని పెద్దలనెదిరించి పెళ్ళి చేసుకుని తమనుతామే హీరోలుగా ఊహించుకుని తర్వాత బతుకు మాత్రం జీరోలుగా బతుకుతున్న వారిని ఎంతమందిని చూడడం లేదు? మొదటేదో ఆకర్షణలో ప్రేమనుకుని పెళ్ళి చేసుకుని తర్వాత ఆ ఆకర్షణ, ఉత్సాహం అంతా చల్లారాక అప్పుడు ఆర్థిక భారంతో చికాకులతో గొడవలు పెట్టుకుని ఎంత మంది విడిపోవడం లేదు? నేను, మీరు ఒకే వయస్సులో వున్నా నా ఆలోచనలు ఆకర్షణకు లోను కాకుండా వుండడానికి కారణం మా అక్క శ్రుతి. మా అక్కయ్య ఇంటర్‌లోనే ప్రేమలో పడి పెళ్ళి చేసుకుని ఇటు నాన్న ప్రేమకు, అటు వాళ్ళ అత్తగారి ప్రేమకు దూరమై ఉద్యోగం లేక కష్టాలు, ఆర్థిక ఇబ్బందులతో 'పరస్పర అవగాహన కరువై "ఈ అనర్థాలకు కారణం నువ్వంటే నువ్వు" అని పోట్లాడుకుని విడిపోయారు. నేను ఇలాంటి ప్రేమ పెళ్ళిళ్ళు తప్పు అనటం లేదు. కాని నా దృష్టిలో మాత్రం మనది కేవలం విద్యార్థి దశే! మనపై ఎన్నో ఆశలు పెట్టుకుని, ఇంతలేసి డబ్బులు పోసి మనల్ని చదివిస్తున్నారు తల్లిదండ్రులు. మన కోసం ప్రొద్దున్నే భోజనం తయారు దగ్గర్నుంచి రాత్రి పడుకోబోయే వరకూ మనకు కష్టం కలగకుండా వాళ్ళు చేస్తుంటే మనం మాత్రం చదువును వదిలేసి ప్రేమా, దోమా అంటూ వాళ్ళ ఆశల్ని, ఆశయాల్ని వమ్ము చేస్తున్నాం.

ఇంగ్లీషులో ఒక సామెత వుంది. ఫ్రమ్ ద ఎర్రర్స్ ఆఫ్ అదర్స్, ఎ వైజ్ మాన్ కరెక్ట్స్ హిజ్ ఓన్! అందుకని మీ శ్రేయోభిలాషిగా, మిమ్మల్ని, మీ వ్యక్తిత్వాన్ని అభిమానించే స్నేహితురాలిగా నేను మీకిచ్చే సలహా ఏమిటంటే ఈ వయస్సులో కావలసింది చదువు. మీ దృష్టినంతా చదువుపై, ఆటలపై కేంద్రీకరించి మంచి 'క్లాస్' తెచ్చుకోవాలని ఆశిస్తూ...

మీ మనస్సు నొప్పిస్తే క్షమిస్తారని కోరుతూ...

\- శిల్ప

నోట్: మీకు చెప్పేదాన్ని కాకపోయినా మీకు ఇలా రాసినందుకు నాపై కోపం లేకపోతే తెల్లవారి కనబడగానే ముందుగా గుడ్‌మార్నింగ్ చెప్పాలి.

తెల్లవారి 'గుడ్‌మార్నింగ్' అంటూ స్వచ్ఛమైన చిరునవ్వుతో చెబుతున్న శశిధర్ స్నేహశీలతను అభినందిస్తున్నట్టుగా 'వెరీ గుడ్‌మార్నింగ్' అంటూ నవ్వుతూ గ్రీట్ చేసింది శిల్ప.

★★★★

రచయిత్రి చిరునామా
ఎన్. సుజనాదేవి
అసిస్టెంట్ ఇన్ ఎల్.ఐ.సి.
C/o. క్యాతం మల్లయ్య
ఇందిరాగాంధీ విగ్రహం ఎదురుగా,
ఇంటి నెం. 11-6-4,
కాశిబుగ్గ, వరంగల్.

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్